గురుబ్రహ్మ, గురుశిరోమణి అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, జూలై 1 : గురుపౌర్ణమి (జూలై 21)ని పురస్కరించుకుని శిష్యులను తీర్చిదిద్దుతున్న గురువుల ప్రతిభా పాటవాలు, సేవలకు గుర్తింపుగా గురుబ్రహ్మ, గురు శిరోమణి – 2024 అవార్డులను ప్రదానం చేయనున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఈ.ఎస్.ఎస్ నారాయణ మాస్టారు సోమవారం తెలిపారు. జూలై 28న గురువులకు వందనం శీర్షికతో నగరంలో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. విద్య, వైద్యం, సంగీతం, సాహిత్యం, క్రీడలు, ఆధ్యాత్మికం, నటన రంగాల్లో సేవలందిస్తున్న వారి ప్రతిభను పరిగణలలోకి తీసుకుని ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 96523 47207లో సంప్రదించాలి. జూలై 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూర్యనారాయణ మాస్టారు సూచించారు.

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఫెర్నాండెజ్ దవాఖానలో నిర్వహించారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ.. వైద్యులు తమ అవసరాలను త్యాగం చేసి నిద్రలేని రాత్రులు గడిపి రోగులకు అండగా ఉంటారని తెలిపారు. - అబిడ్స్

పేదలకు నిస్వార్థంగా సేవలందించాలి



జాతీయ వైద్యుల దినోత్సవానికి హాజరైన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను సన్మానిస్తున్న ఐఎంఏ నగర శాఖ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్,జూలై 1: వైద్యులు పేద రోగులకు నిస్వార్థంగా సేవలందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప అన్నారు. ఈ మేరకు సోమవారం ఐఎంఏ నగర శాఖ ఆధ్వర్యంలో కోఠిలోని ఐఎంఏ హాల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, ఎం.ఏ నగర శాఖ అధ్యక్షుడు డాక్టర్ టీవీ శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ మిన్హాజ్ జాఫర్ నజీర్‌బాది, కోశాధికారి డాక్టర్ ఎస్. విజయ్ కుమార్‌లతో కలిసి డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ సాయిరాం, డాక్టర్ రాజేందర్‌కుమార్ యాదవ్, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్‌లను శాలువా మెమొంటోలతో సన్మానించారు. నగర శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ సి. రామక్రిష్ణ పాల్గొన్నారు.

అంబర్‌పేట : నల్లకుంటలోని కోరంటి దవాఖానలో కేక్‌కట్ చేస్తున్న సూపరింటెండెంట్ డా.కె.శంకర్, డాక్టర్లు

గోల్కొండ కోట వద్ద ఉన్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆర్ఎంఓ వినాయ కరావు, డాక్టర్లు శ్రీనివాస్‌రావు, గోపాల్, అఫ్సాన్, తస్నీమ్ మెహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ కమలమ్మ పాల్గొన్నారు. - మెహిదీపట్నం

జాతీయ వైద్యుల దినోత్సవంలో మాట్లాడుతున్న సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజ్యలక్ష్మి, దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ నీహెచ్ ప్రభాకర్,ప్రొఫెసర్ డాక్టర్ సునీత, వైద్యులత

ఉస్మానియాలో నిర్వహించిన వైద్యుల దినోత్సవంలో పాల్గొన్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో డాక్టర్ శేషాద్రి. దవాఖాన అడిషనల్ సూపరింటెం డెంట్ డాక్టర్ త్రివేణి, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ సాయి శోభ,డాక్టర్ బండారి శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ రఫీ, డాక్టర్ సుష్మ, డాక్టర్ అనురాధ, డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు - సుల్తాన్‌బజార్

కోఠిలోని రాష్ట్ర శాఖ కార్యాలయంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ కాళి ప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు కడియం కావ్య, చిట్టెం పర్ణికారెడ్డి, కల్వకుంట్ల సంజయ్, పాల్వయి హరీశ్, మురళినాయక్, ఆర్‌వీఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, డీహెచ్ డాక్టర్ రవీందర్‌నాయక్, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌ను సన్మానించారు. - సుల్తాన్‌బజార్

మౌలిక వసతుల కల్పనకు కృషి

గోల్నాక లంకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూలై 1: మౌలిక వసతుల కల్పనలో భాగంగా స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అన్ని డివిజన్ల వ్యాప్తంగా విస్తృతంగా పాదయాత్రలు చేపడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో పలు శాఖల అధికారులతో కలసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీటి లోప్రెషర్ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్యతో పాటు తాగునీటి సరఫరా మెరుగు పర్చాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగు, వరదనీటి పైపులైన్ల ఏర్పాటు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకుడు దేవర వంశీ

- కార్వాన్ / మెహిదీపట్నం

వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం గాంధీనగర్‌లోని డాక్టర్ విజయ్‌కుమార్‌ను బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ, పాశం రవి, రవిశంకర్ గుప్తా పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని సాయికృష్ణ న్యూరో దవాఖాన ఎండీ డాక్టర్ జి.రాంరెడ్డి అన్నారు. ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం కాచిగూడ సాయికృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో దవాఖాన ఆధ్వర్యంలో డాక్టర్ వృత్తికే తలమానికంగా నిలిచిన డాక్టర్ బిధాన్ చందర్‌రాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ప్రొ. టీవీ శ్రీనివాస్, ప్రొఫెసర్ పీజీరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు. - కాచిగూడ

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్జీప్‌సింగ్ యాదవ్‌ను టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు కాశమోని శంరావు ముదిరాజ్ సన్మానించారు.

- అబిడ్స్

గ్రూప్ 2,3 పోస్టులు పెంచాలని నిరుద్యోగుల ధర్నా

చిక్కడపల్లి, జూలై 1 : గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని, మెగా డీఎస్సీని 25వేల పోస్టులకు పెంచాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన మోతీలాల్ నాయక్‌కు మద్దతుగా సోమవారం సాయంత్రం చిక్కడపల్లి నగర గ్రంథాలయంలో నిరుద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చిక్కడపల్లి సిటీ లైబ్రరీ నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే సీఎం రేవంత్ రెడ్డి గ్రూప్–2 పోస్టులు 2వేలు, గ్రూప్–3 పోస్టులు 3వేలకు పెంచుతామని, మెగా డీఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం మోతీలాల్ నాయక్‌కు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టినా ప్రభుత్వం స్పందించాలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, నాగేశ్, వెంకట్,కృష్ణ, పరశురాం పాల్గొన్నారు.

సాహితీ సమాలోచన సప్తాహం ప్రారంభం

సాహితీవేత్త, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ రచించిన విభిన్న సాహిత్యంపై నిర్వహించతలపెట్టిన సాహితీ సమాలోచన సప్తాహం సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ప్రారంభమైంది. మొదటి రోజు కొలకలూరి ఇనాక్ జ్యోతిప్రజ్వలన చేసిన సాహితీ సప్తాహాన్ని ప్రారంభించగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఇనాక్ రచనల తీరుపై ప్రసంగించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య పిల్లలమర్రి రాములు, రచయిత డాక్టర్ విజయభాస్కర్, నృత్యకారిని తులసి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

ఇనాక్ సాహిత్యం.. చైతన్య ప్రవాహం

చిక్కడపల్లి,జూలై 1 : సాహితీవేత్త కొలకలూరి ఇనాక్ సాహిత్యం చైతన్య ప్రవాహం అని సీనియర్ పాత్రికేయుడు, సినీ నిర్మాత కంఠంనేని రవిశంకర్ అన్నారు. మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని పద్మ శ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన సాహిత్యకార్యక్రమంలో కవులు, రచయితలకు కొలకలూరి జాతీయపురస్కారాలు ప్రదానం చేశారు. ప్రముఖ కవి వి.డి రజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంఠంనేని రవి శంకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ కవి కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, డాక్టర్ జెల్లి విద్యాధర్, పి.శ్రీనివాస్‌గౌడ్, ద్రవిడ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మధుజ్యోతి పాల్గొన్నారు.

ఆనంద్‌కు కీర్తిరత్న పురస్కారం

మలేషియా అంతర్జాతీయ వేదికపై ఉగాది కీర్తిరత్న పురస్కారాన్ని నగరానికి చెందిన సామాజిక సేవకుడు సుంకరి ఆనంద్‌కు దక్కింది. ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్(ఎఫ్ఎన్‌సీఏ) ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానోత్సవం మలేషియాలోని అంతర్జాతీయ తెలుగు అకాడమీ ప్రాంగణంలో ఆదివారం రాత్రి జరిగింది. సుంకరి ఆనంద్ మానసిక దివ్యాంగులు, అనాథ పిల్లలకు అండగా ఉండటంతో గుర్తించి నిర్వాహకులు పురస్కారాన్ని అందజేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా (టీఏఎం) అధ్యక్షుడు డాక్టర్ వెంకట ప్రతాప్, మలేషియా జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ కౌశీల్యాజువల్ లు కీర్తిరత్న పురస్కారాన్ని అందజేశారు.

- చిక్కడపల్లి

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి సన్మానించి వినతి పత్రం సమర్పించారు. జలమండలిలో పదవీ విరమణ చేసిన అధికారులకు పదవీ కాలాన్ని పొడిగించకుండా, పదవీ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త వారికి ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. - అబిడ్స్

బస్తీల్లో అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

మోహన్‌నగర్‌లో పర్యటిస్తున్న ముఠా జయసింహ

ముషీరాబాద్, జూలై 1: బస్తీల్లో అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ అధికారులను కోరారు. సోమవారం మోహన్‌నగర్, వినోబానగర్, జాంబవీనగర్, వెస్ట్ ఎంసీహెచ్ కాలనీల్లో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో పర్యటించారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పలు పనులకుగాను నిధులు మంజూరు చేయించడం జరిగిందని, టెండర్లు పూర్తయిన పనులను పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శివముదిరాజ్, దీన్‌దయాల్ రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, భాస్కర్, నర్సింగ రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,జూలై 1: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35)ఉందానగర్ – జూకల్ రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతిని ఒంటిపై ఎరుపు టీషర్ట్, నీలి ట్రాక్ ప్యాంట్ , ఎత్తు 5.5 ఉన్నట్టు తెలిపారు. వివరాలకు 81438 07592లో సంప్రదించాలని కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మరో ఘటనలో వృద్ధుడు ..

రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నా నాయక్ వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్ ప్రాంతానికి చెందిన దస్తగిరి(60) కూలీ. సోమవారం శివరాంపల్లి–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చార్మినార్, జూలై 1 : గుర్తు తెలియని మృతదేహం చార్మినార్ పీఎస్ పరిధిలో లభించినట్లు ఎస్సై సౌమ్య తెలిపారు. 45 ఏండ్ల వరకు ఉన్న వ్యక్తి మృతదేహం మదీనా, షబూరాబ్ హోటల్ ఎదురుగా ఉన్నట్లు స్థానికుల సమచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని ఉస్మానియా మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుడు జీన్స్‌ప్యాంటు, గ్రీన్ చెక్స్ షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. వివరాలకు చార్మినార్ పోలీసులను సంప్రదించాలని సూచించారు.

అటెండర్ ఆత్మహత్య

అబిడ్స్, జూలై 1 : హైదరాబాద్ జిల్లా సహకార బ్యాంక్ అటెండర్ టాయ్‌లెట్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ గౌరేందర్‌గౌడ్ కథనం ప్రకారం.. నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోని జిల్లా సహకార బ్యాంక్‌లో అటెండర్ ఓంకార్ శేఖర్ (29) ఉదయం విధులకు హాజరయ్యాడు. పద కొండున్నర గంటల ప్రాంతంలో టాయ్‌లెట్‌కు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వాచ్‌మెన్‌కు అనుమానం వచ్చి టాయ్‌లెట్ రూంకు వెళ్లి పరిశీలించగా వాష్ రూంలో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే సమీపంలో ఉన్న ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.

అధికారికంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

అబిడ్స్, జూలై 1 : సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతిని అధికారికంగా 4వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం అన్నారు. సోమవారం ముస్లింజంగ్ వంతెన వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం భవనంలో కొమురయ్య వర్ధంతి వేడుకలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం కురుమ జాతికి దక్కిన అరుదైన గౌరవం అన్నారు. రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి తలసాని, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, మల్లయ్యయాదవ్, నోముల భగత్‌యాదవ్, మాజీ చైర్మన్‌లు దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కోశాధికారి కట్ట మల్లేశ్, హాస్టల్ ట్రస్ట్ చైర్మన్ కొలుపుల నరసింహ, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, జంట నగరాల కురుమ సంఘం అధ్యక్షుడు నర్స వినోద్‌కుమార్, కొండల రాజు, ఎక్కాల కన్నా, రఘు, విమల, కరాటే శ్రీను, ఒగ్గు కుమారస్వామి, సదానంద్, రాష్ట్ర కురుమ మహిళా అధ్యక్షురాలు టి బాలమణి, కె.సునీత, ఎం. లక్ష్మి, విజయ, ఎం. జగదాంబ, జయ, బి. రాజు, కాలె అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కోరారు. పాతనగరానికి చెందిన లోకపల్లి అక్షిత కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలో డిగ్రీ చదివేందుకు ఆర్థిక సమస్యలు ఉండడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆమెకు రాష్ట్ర కురుమ సంఘం భవనంలో రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌ను సన్మానిస్తున్న రవినాయక్

చిక్కడపల్లి, జూలై 1 : పోస్టల్ శాఖ లో గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పోస్టల్ గిరిజన సంక్షేమ సంఘం తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లిలోని పోస్టల్ కన్వెన్షన్ సెంటర్‌లో హుస్సేన్ నాయక్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గగులోతు రవి నాయక్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం పదోన్నతులు, బదిలీలు చేయాలని, జీడీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పద్మశ్రీ అవార్డును అందుకున్న కేతవత్ సోమ్లా నాయక్, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేశ్ కార్తీక్ నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో భూక్యా కృష్ణ, హనుమంతు, సైదా, భూక్యా వెంకన్న, భూక్యాదాసు, నాగారాజు, మలోతు సంతోష్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

గోర్‌బోలి భాషను లిపిగా గుర్తించాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాలు, జాతీయ గోర్‌బోలి బంజారా సమ్మేళనం సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు మాజీ ఎమ్మెల్యే షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీ రవీంద్రనాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ విచ్చేసి సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- రవీంద్రభారతి

లైంగికదాడి.. నిందితుడి అరెస్టు

సుల్తాన్‌బజార్, జూలై 1: ఇద్దరు మహిళలపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని సుల్తాన్‌బజార్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన ప్రకారం.. ఇసామియాబజార్‌కు చెందిన చాంద్ పాషా లేబర్. కాగా ఇద్దరు మహిళలతో లైంగిక సంబంధం పెట్టుకున్న నిందితుడు ఒక మహిళలను మూడేళ్ల క్రితం, సంవత్సరం క్రితం మరో మహిళను ఇసామియా బజార్‌లోని తన ఇంట్లో అఘాయిత్యానికి పాల్పడ్డాడని బాధిత మహిళల కుటుంబ సభ్యులు మల్కాజ్‌గిరి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఘటన జరిగిన ప్రాంతం సుల్తాన్‌బజార్ పీఎస్ పరిధి లోనిది కావడంతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సుల్తాన్ బజార్ పీఎస్‌కు బదిలీ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు చాంద్ పాషాను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్‌లోని కేంద్రీయ విద్యాలయం నం.–1లో సోమవారం క్లస్టర్ లెవల్ బాలికల అండర్ –17 కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రిన్సిపాల్ సురేశ్ ప్రారంభించారు. - మెహిదీపట్నం

అధ్యాపకులకు ఆహ్వానం

చార్మినార్, జూలై 1 : ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో వివిధ సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రభుత్వ హుస్సేని అలం మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత తెలిపారు. అరబిక్–1, తెలుగు–1, ఇంగ్లిష్–3, ఉర్దూ ఎకానామిక్స్ –1, ఉర్దూ మోడ్రన్ లాంగ్వేజ్–1, కామర్స్–03, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్–04, మ్యాథమాటిక్స్–01 లను బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించాల్సి ఉండాల న్నారు. బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంటర్వ్యూ సమయంలో అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని సూచించారు. దరఖాస్తులను 3వ తేదీలోపు అందించాలని, ఇంటర్వ్యూలను 6వ తేదీన నిర్వహిస్తామని వెల్లడించారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

సుల్తాన్‌బజార్,జూలై 1: ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ఆసిఫ్ నగర్ ఎంఆర్‌వో కార్యాలయ సిబ్బంది సోమవారం కొరడా ఝుళిపించారు. జియాగూడ డివిజన్ జాతీయ రహదారి ప్రక్కన ఇమాంపురా శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ, గేటును నిర్మించారు. సమాచారం అందుకున్న ఆసిఫ్‌నగర్ ఎంఆర్‌వో ఆదేశాల మేరకు ఆర్ఐ సిబ్బందితో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

నేడు, రేపు జాబ్‌మేళా..

కాచిగూడ, జూలై 1: భారత్ సేవ కేంద్రం ఆధ్వర్యంలో నేడు, రేపు ఉచిత జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ అడప వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 2,3 తేదీలలో ఉదయం 11 నుంచి 3 గంటల వరకు పంజాగుట్టలోని రాజేశ్వరి టవర్స్, మోడల్ హౌస్ పక్క వీధి, ద్వారకాపురి కాలనీ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

జాబ్‌మేళాలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ చదివిన విద్యార్థులు పాల్గొనవచ్చని, మేళాలో పలు ప్రైవేటు కంపెన